ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.16.11.2024 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. నైజీరియా, బ్రెజిల్, గయానా దేశాల్లో ఆరు రోజుల పర్యటన కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు బయలుదేరారు.
2. తమ ప్రభుత్వం ఓట్ బ్యాంకు రాజకీయాలకు దూరమని ప్రజల కోసం ప్రజల ద్వారా ప్రగతి అనే మంత్రం ఆధారంగా పనిచేస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు.
3. జార్ఖండ్ లో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రధాన పార్టీలైన ఎన్డీఏ కూటమి, ఇండి కూటమి తమ అభ్యర్థుల కోసం ప్రచారాన్ని ముమ్మరం చేశాయి.
4. ఛత్తీస్ గఢ్ లో ఈరోజు జరిగిన ఎన్కౌంటర్లో ఐదుగురు మావోయిస్టులు మరణించారు.

-------------------------

**PM- THREE NATION VISIT**

నైజీరియా, బ్రెజిల్, గయానా దేశాల్లో ఆరు రోజుల పర్యటన కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ సాయంత్రం బయలుదేరారు. నైజీరియా అధ్యక్షుడు బోలా అహ్మద్ టినుబు ఆహ్వానం పై నరేంద్రమోదీ ఆ దేశంలో పర్యటిస్తారు. గత 17

ఏళ్లలో భారత ప్రధానమంత్రి నైజీరియాలో పర్యటించడం ఇదే తొలిసారి. మోదీ తమ రెండు రోజుల పర్యటనలో భాగంగా రెండు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం, ద్వైపాక్షిక సంబంధాల పెంపు తదితర అంశాలపై ఆ దేశ అగ్ర నాయకత్వంతో చర్చలు జరుపుతారు. అక్కడి భారతీయ సమాజంతో నరేంద్రమోదీ మాట్లాడతారు. 2007 నుండి పెరుగుతున్న ఆర్థిక, శక్తి, రక్షణ సహకారంతో భారతదేశం, నైజీరియాలు వ్యూహాత్మక భాగస్వాములుగా ఉన్నాయి. నైజీరియాలోని ముఖ్యమైన రంగాలలో 200 కంటే ఎక్కువ భారతీయ కంపెనీలు 27 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడి పెట్టాయి. రెండు దేశాలు బలమైన అభివృద్ధి సహకార భాగస్వామ్యాన్ని కూడా కలిగి వున్నాయి. కాగా, బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డా సిల్వా నిర్వహించే జి20 సదస్సులో పాల్గొనేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈనెల 18న బ్రెజిల్‌లోని రియో డి జెనీరో నగరానికి వెళ్తారు. మూడవ, చివరి దశ పర్యటనలో, ప్రధానమంత్రి ఈనెల 19 నుండి 21 వరకు గయానాలో అధికారిక పర్యటనను చేపట్టనున్నారు.

**NSD**

---------------------------

**PM-SUMMIT**

సోషల్ మీడియా శకంలో తమ ప్రభుత్వం సరైన సమాచార ప్రసరణ జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. తప్పుడు సమాచారం సరైన సమాచారం లేని కాలంలో ప్రభుత్వం కచ్చితంగా తను చేస్తున్న కార్యకలాపాలకు సమాచారాన్ని ప్రచారంలోకి తెస్తుందని ఆయన చెప్పారు. ఒక

ప్రైవేట్ మీడియా సంస్థ నిర్వహించిన నాయకత్వ సదస్సులో మాట్లాడుతూ నరేంద్ర మోడీ తమ ప్రభుత్వం ఓట్ బ్యాంకు రాజకీయాలకు దూరమని ప్రజల కోసం ప్రజల ద్వారా ప్రగతి అనే మంత్రం ఆధారంగా పనిచేస్తుందని చెప్పారు. మన దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడం విషయంలో ప్రజలు తమ పట్ల విశ్వాసం ఉంచారని ఆయన చెప్పారు. ఉగ్రవాదం విషయంలో కూడా కాలం మారిందని ఇప్పుడు ఉగ్రవాదులే భయపడుతున్నారని మోడీ అన్నారు. 2014లో కేంద్ర బడ్జెట్ 16 లక్షల కోట్ల రూపాయలు కాగా ఈనాడు అది 48 లక్షల కోట్ల రూపాయలకు పెంచామని మోడీ చెప్పారు. 2014లో 14 కోట్ల వంటగ్యాస్ కనెక్షన్లు ఉండగా ఇప్పుడు ఆ సంఖ్య 30 కోట్లు దాటిందని ఆయన చెప్పారు. దీనివల్ల పారిశుద్ధ్యం పెరగడమే కాక ఆర్థిక వ్యవస్థ మెరుగై అనేక మందికి కొత్త ఉపాధి అవకాశాలు కలిగాయని ప్రధానమంత్రి తెలియజేశారు.

**NSD**

---------------------------

**REV. EVE. JHARKHAND-CAMPAIGNING**

జార్ఖండ్లో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రధాన పార్టీలైన ఎన్డీఏ కూటమి, ఇండియా కూటమి అభ్యర్థుల కోసం ప్రచారాన్ని ముమ్మురం చేశాయి. హేమంత్ సోరన్ ప్రభుత్వం గిరిజనులను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తోందని సీనియర్ బిజెపి నేత కేంద్ర మంత్రి అమిత్ షా ఆరోపించారు. డొంక, దేవగర్, గిరి ఎన్నికల ప్రచార సభలో అమిత్ షా మాట్లాడుతూ యూపీఏ ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కోసం ఎలాంటి నిధులను మంజూరు చేయలేదని తెలిపారు. జంతార ఎన్నికల ప్రచార సభలో సీనియర్ బిజెపి నేత, అసెంబ్లీ ఇంఛార్జ్ హేమంత విశ్వశర్మ

మాట్లాడుతూ హేమంత్ సొరన్ ప్రభుత్వం తప్పుడు వాగ్దానాలు చేసి ప్రజలను మోసం చేసిందని, ఈ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి ఇది సరైన సమయం అని అన్నారు. రాజకీయ వేత్తగా మారిన చలన చిత్ర నటుడు మిథున్ చక్రవర్తి డుంకా, జంతార నియోజకవర్గాల్లో ర్యాలీలు నిర్వహించారు. అలాగే పలు బిజెపి నేతలు శివరాజ్ సింగ్ చౌహన్, చెంపై సోరెన్ పలు ర్యాలీలు, రోడ్ షోలు నిర్వహించారు. సీనియర్ జేఏఎం నేత జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ దుంక ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ ఎన్నికల్లో గెలిచేందుకు nda ప్రభుత్వం కేంద్ర సంస్థలను దుర్వినియోగం చేస్తోందని, బెదిరింపులకు పాల్పడుతోందని ఆరోపించారు. గిరి బాగోదర్ ప్రచార సభలో సీనియర్ ఆర్జెడి నేత తేజస్వి యాదవ్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం విద్వేషాన్ని పెంపొందిస్తున్నదని అన్నారు. అలాగే ajsu పార్టీ, లెఫ్ట్ వింగ్ పార్టీలు ఝార్ఖండ్ లోని పలు ప్రాంతాల్లో ర్యాలీలు నిర్వహించారు. సిపిఎం బ్యూరో సభ్యురాలు బృందాకారత్ మాట్లాడుతూ బిజెపి, జేఎంఎ ప్రభుత్వాలు తమ హయాంలో పేద ప్రజలను మోసం చేశాయని ఆరోపించారు.

**NSD**

--------------------------------

**MAHA-CONAGRESS**

మహారాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ముంబైలోని విలేకరుల సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ కేంద్ర ఆర్థిక మంత్రి పి. చిదంబరం అన్నారు. రాష్ట్రంలో జిడిపి, ఆర్థిక, రెవెన్యూలోటు, వ్యవసాయ వృద్ధి మందగమనంపై సమాచారాన్ని మీడియాతో పంచుకున్నారు. మహా యుతి

ప్రభుత్వం పరిశ్రమలను ఇతర రాష్ట్రాలకు తరలిస్తోందని, ఉల్లి ఎగుమతి నిషేధంతో రైతులు నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు సరైన మద్దతు ధర లభించడం లేదని తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రైతులకు మద్దతు ధర ఇస్తుందని ఆయన గుర్తు చేశారు.

**NSD**

---------------------------

**REV PM-MAHA INTERACTION**

మహారాష్ట్రలోని మహాయుతి ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాల సాధికారత పై దృష్టి సారిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రశంసించారు. ఈరోజు మేరా బూత్ సబ్సే మజ్బూత్ కార్యక్రమంలో భాగంగా మహారాష్ట్రలోని బిజెపి కార్యకర్తలతో వర్చువల్ గా మోదీ మాట్లాడారు. ఈ రెండున్నర ఏళ్ల పాలనలో మహారాష్ట్ర ప్రజలు సంతృప్తిగా ఉన్నారని మోడీ అన్నారు.

**NSD**

-----------------------------

**REV. SAD-RESIGN**

పంజాబ్ మాజీ ఉప ముఖ్యమంత్రి సుఖ్బీర్ సింగ్ బాదాల్ సిరోమణి అకాలి దల్ అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. ఈ రోజు మధ్యాహ్నం ఆ పార్టీ వర్కింగ్ కమిటీకి రాజీనామాను సమర్పించినట్లు పార్టీ మీడియా ప్రతినిధి డాక్టర్ దిల్జిత్ సింగ్ చీమా సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్ లో ప్రకటించారు. బాదల్ రాజీనామా కొత్త అధ్యక్ష ఎన్నికకు మార్గం సుగమం చేసిందని దిల్జిత్ సింగ్ అన్నారు.

**NSD**

---------------------------

**REV. EVE. CHHATTISGARH-MAOISTS ENCOUNTER**
చత్తీస్గఢ్లో ఈరోజు జరిగిన ఎన్కౌంటర్లో ఐదుగురు మావోయిస్టులు మరణించారు. నారాయణపూర్ జిల్లాలో ఉత్తర అబోజ్ మాద్ ప్రాంతంలో సరిహద్దు భద్రత దళం ప్రత్యేక టాస్క్ ఫోర్స్, జిల్లా రిజర్వ్ గార్డ్ సంయుక్త బృందం గాలింపు జరుపుతుండగా ఆ ప్రాంతంలో దాగివున్న మావోయిస్టులు వారిపై కాల్పులు జరిపారు. దీంతో ఎదురు కాల్పులు జరగడంతో ఐదుగురు మావోయిస్టులు మరణించారు. వారిలో ఇద్దరు మహిళలు ఉన్నారు. ఘటన స్థలం నుంచి పెద్ద మొత్తంలో ఆయుధాలు, మందు గుండు సామగ్రి స్వాదీనం చేసుకున్నారు. ఎదురు కాల్పుల్లో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. గాయపడిన వారిని ఆసుపత్రిలో చేర్చారు. కడపటి వార్తలు అందేసరికి గాలింపు కొనసాగుతోంది.

**NSD**

---------------------

**MOOSI BJP:** పేదల నివాసాలను కూల్చకుండా మూసీ నది ప్రక్షాళన చేపట్టాలని తెలంగాన రాష్ట్ర ప్రభుత్వాన్ని BJP డిమాండు చేసింది. దీనికోసం ఆ పార్టీ ఈ రోజు మూసీ నిద్ర కార్యక్రమాన్ని ఈ సాయంత్రం తలపెట్టింది. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు నిర్వాసితులకు మద్దతుగా, BJP రాష్ట్ర నాయకులు రేపు ఉదయం వరకు మూసీ పరీవాహక ప్రాంతాల ప్రజలతో గడుపుతున్నారు. తమ పార్టీ నాయకులంతా మూసీ పరీవాహక ప్రాంతంలోని వేరు వేరు చోట్ల ప్రజలతో కలసి వారి ఇండ్లలోనే నిద్రించి, వారికి భరోసా కల్పిస్తారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి G కిషన్ రెడ్డి చెప్పారు. కిషన్ రెడ్డి అంబర్ పేట్ నియోజకవర్గంలోని తులసి రామ్ నగర్ లో మూసి నిద్ర చేస్తున్నారు. ఓల్డ్ మలక్‌పేటలోని శాలివాహననగర్‌లో కె.లక్ష్మణ్, ఎల్బీ నగర్‌లోని గణేశ్ నగర్‌లో ఈటల రాజేందర్, రాజేంద్రనగర్‌లోని హైదర్‌షా

కోటలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి, అఫ్జల్‌గంజ్‌లోని రెసిడెన్షియల్ హౌసింగ్ బస్తీలో బీబీ పాటిల్ బస చేస్తున్నారు. మూసి బాధితులకు అండగా వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం కొరకు. రామంతపూర్ బస్తీ వాసులతో కలిసి పర్యటిస్తున్న ఉప్పల్ బిజెపి మాజీ శాసనసభ్యుడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ రేపు ఉదయం వరకు బస్తీ వాసులతో నిద్ర చేస్తారు.

**NSD**

-------------------------

**AFGHANISTAN ACCIDENT**

ఆఫ్ఘనిస్తాన్ లోని బదక్ షా రాష్ట్రంలో ఒక వాహనం నదిలో పడిపోయిన ప్రమాదంలో 8 మంది మరణించారు. మృతుల్లో మహిళలు, పిల్లలు ఉన్నారని నిన్న సాయంత్రం ఈ ప్రమాదం జరిగిందని స్థానిక అధికారులు చెప్పారు. స్థానికులు హుటాహుటిన వెళ్లి నదిలో పడిపోయిన వారిని కాపాడేందుకు, మృతదేహాలను వెలికి తీసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన చెప్పారు. డ్రైవరు సహా ముగ్గురు మహిళలు, నలుగురు పిల్లలు మరణించిన వారిలో ఉన్నారు.

**NSD**

-----------------------------------

**GAURAV::RZ** **EP-I**

**16.11.2024**

**EVE. JHARKHAND-CAMPAIGNING**

In Jharkhand, political heavyweights from both the N.D.A. and I.N.D.I.A. blocs are crisscrossing the state to garner support for their party's candidates for the second phase of the assembly elections. Senior BJP leader and Union Minister Amit Shah alleged that the Hemant Soren government is treating tribals as a vote bank only. While addressing an

election meeting at Dumka, Deoghar, and Giridih, Mr. Shah said the UPA government did not allocate funds for the welfare of tribals in the state.

**S/B AMIT SHAH (IN GMAIL)**

While addressing an election meeting at Jamtara, Senior BJP leader and Assembly Co-Incharge Himanta Biswa Sarma accused Hemant Soren of making false promises. Mr. Sarma said the election is the right time to dethrone the Hemant Soren government.

**S/B HIMANTA BISWA SHARMA (ALREADY IN GMAIL)**

Film star-turned-politician Mithun Chakraborty held rallies in Dumka and Jamtara. Several BJP leaders, including Shivraj Singh Chouhan and Champai Soren, also campaigned in support of NDA candidates. On the other hand, Congress President Mallikarjun Kharge alleged that the BJP is giving stepmotherly treatment to Jharkhand. Addressing an election meeting at Jamtara and Khijri, Mr. Kharge accused the Centre of not providing adequate cess from mines to the state.

**S/B-MALIKARJUN KHADGE (IN GMAIL)**

Senior JMM leader and Chief Minister Hemant Soren also alleged the BJP of threatening his government. Addressing an election meeting at Dumka, Mr. Soren accused the Centre of misusing central agencies during the ongoing elections in the state.

**S/B HEMANT SOREN (ALREADY IN GMAIL)**

Addressing people at Bagodar in Giridih, Senior RJD leader Tejashwi Yadav alleged the BJP of spreading hatred. Leaders from the AJSU party and left-wing parties also held rallies and roadshows in various parts of Jharkhand. Meanwhile, Politburo member of the CPM, Brinda Karat, said that both the BJP and the alliance of JMM had cheated the poor people of the state during their tenure. Talking to reporters in Dumka, she said the PESA law was framed for the protection of Jal (water), Jungle (forest), and Jamin (land), but its purpose had not been fulfilled. The second and final phase of voting will take place on the 20th of November. Counting of votes will take place on the 23rd of this month.

**<><><><>**

**K K LAL/ RANCHI/ MAIL/ 1629 HRS**

**PKM** **MP-I**

**16.11.2024**

**EVE. PM-SUMMIT**

Prime Minister Narendra Modi has emphasised that the government's goal is to transform India into a developed nation, with a vision that goes beyond vote-bank politics. Addressing the gathering at the Leadership Summit organized by a **media organisation**, Mr Modi highlighted that the government is working with the mantra of progress for the people and by the people underlining that when the people trust their government, the impact on the development is profound. Mr Modi said that the government is following a model of development where investments drive employment and progress, ultimately enhancing the dignity of the country's citizens.

He further highlighted that the state of uncertainty kept Jammu and Kashmir engulfed in violence for seven decades, but the contrast today is that newspapers across the country are reporting about the record breaking voting in the region. Mentioning about Bodo cultural festival, the Prime Minister said that the lives of these people have changed with Bodo peace accord. Mr Modi pointed out that times have changed, and now it is the terrorists who feel unsafe in their own homes.

Mr. Modi further underlined that in 2014, the country's Union budget was around 16 lakh crore, and today it stands at 48 lakh crore rupees. He mentioned that the capital expenditure has now exceeded 11 lakh crore rupees, with funds being allocated to new schools, research facilities, and the rail sector. The Prime Minister further mentioned that LPG gas connections were once a distant dream for many, stating that his government prioritized providing gas connections to every household. He added that in 2014, there were 14 crore gas connections, and today there are more than 30 crore. He noted that the initiative has not only improved sanitation but also boosted the economy and created job opportunities for many people.

Mr. Modi also pointed out that the governments after independence did not instill the energy needed for taking risks, but in the last 10 years, the youth have developed strong risk-taking ability. He said that the country now has over 1.25 lakh registered startups, and the youth are eager to make the nation proud. He also mentioned that India today has at least 10 crore lakhpati Didis.

**<><>CB/PALLAVI/1816 HRS**

**TRIPTI EP-I 16.11.2024**

**EVE. PM-THREE NATION DEPARTURE**

**Prime Minister Narendra Modi will be reaching Abuja tonight on the first leg of his three nation visit to Nigeria, Brazil and Guyana. The Prime Minister said in his departure statement that Nigeria is India's close partner in the west African region.** He noted that his visit will be an opportunity to build upon the Strategic Partnership, which is based on a shared belief in democracy and pluralism. He also expressed his eagerness to meet the Indian community in Nigeria, as well as the Nigerian people who have sent him welcome messages in Hindi.

Mr Modi will also attend the 19th G-20 Summit as a Troika member. He highlighted that India's successful Presidency last year had elevated the G-20 to a people's G-20 and incorporated the priorities of the Global South into the agenda. Stating that this year Brazil has built upon India's legacy, Mr. Modi expressed his anticipation of meaningful discussions in line with the vision of "One Earth, One Family, One Future. The Prime Minister added that he would also use this opportunity to engage in discussions on furthering bilateral cooperation with several other world leaders.

Mr Modi said that his visit to Guyana, at the invitation of President Mohamed Irfaan Ali, will be the first ever visit of an Indian Prime Minister in over 50 years. During the meeting, both leaders will exchange views on giving strategic direction to their unique relationship, which is based on shared heritage, culture and values. Mr Modi will also pay his respects to one of the oldest Indian diasporas, who migrated more than 185 years ago, and engage a fellow democracy while addressing their Parliament.

During this visit, the Prime Minister will also join leaders from the Caribbean partner countries for the 2nd India-CARICOM Summit. Mr Modi said that the Summit will enable these countries to renew historical ties and expand cooperation into new domains.

**<><>CB/ 1916**

**GAURAV EP-II 16.11.2024**

**AFGHANISTAN ACCIDENT**

In Afghanistan, eight commuters, including women and children, have been killed after a passenger vehicle fell into a river in Badakhshan province. A local official said the mishap occurred last evening. He added that locals and rescuers rushed to the site and were searching to recover the bodies. The driver of the vehicle, along with three women and four children, are among the dead. Thousands of people lose their lives in road accidents in Afghanistan each year due to poor infrastructure, reckless driving, overloading, overtaking, and overspeeding.

**<><><> TRIPTI/ IANS/ 1728 HRS**

**PKM DP-I 16.11.2024**

**REV PM-MAHA INTERACTION**

**Senior BJP Leader and Prime Minister,** Narendra Modi has lauded the efforts of the Mahayuti government in Maharashtra, highlighting its focus on empowering every section of society. In virtual interaction with BJP workers from Maharashtra under the Mera Booth Sabse Mazboot programme, Mr. Modi underlined that the people of Maharashtra were highly satisfied with the 2.5 years of governance under the Mahayuti government. He also praised the relentless dedication of BJP workers, noting that for several months, they have been working tirelessly for what he described as the greatest 'tapasya' (sacrifice) of democracy. Mr. Modi further highlighted that as Election Day draws near, it is time for the siddhi (fruition) of the sadhna (efforts) put in by the workers over the past months.

Maharashtra is set to go to the polls on 20th November and the counting of votes is scheduled for 23rd November.

**<><>PALLAVI/1330 HRS**

**GAURAV::RZ EP-I 16.11.2024**

**MAHA-CONAGRESS**

Congress leader and former Finance Minister P. Chidambaram expressed concern over the current state of Maharashtra's economy. Calling it worrying, with unemployment being the most serious issue facing the state, he urged voters to think about unemployed youth in Maharashtra while voting in the upcoming assembly elections. Addressing a press conference in Mumbai today, Mr. Chidambaram presented data on the state's GDP, fiscal deficit, revenue deficit, and the slow growth rate in the agriculture sector. He criticized the government for the shifting of industries to neighbouring states and pointed out the significant losses faced by farmers due to the ban on onion export. He also criticized the government's decision to waive off ₹15 lakh crore worth of loans for industrialists, while failing to offer similar relief to farmers. Mr. Chidambaram assured that Congress, through the INDIA alliance, would fulfill the promises made in states like Telangana and Karnataka. He emphasized that there are many opportunities for job creation, but these must be pursued in the right direction. He reiterated Congress's commitment to fulfilling the promises made in the Party's manifesto during the upcoming state elections, especially in terms of employment opportunities. He accused the BJP of dividing the people along religious lines and stated that the economic decline of the state was due to the BJP-led government. He called on voters to support the Mahavikas Aghadi to halt the state’s economic deterioration.

During the event, the Congress also released the 'Mumbai Nama' manifesto for Mumbai city, which includes several key promises. These include setting up eight rehabilitation centers for drug addicts, creating comprehensive support centers for women victims of violence, and canceling the Dharavi redevelopment project among others.

**<><><><>**

**JEEVAN BHAWASAR, ANKITA APTE/ MUMBAI/ MAIL/ 1608 HRS**

**GAURAV::RZ EP-I**
**16.11.2024**
**REV. SAD-RESIGN**

In Punjab, Former Deputy Chief Minister Sukhbir Singh Badal has resigned from the Presidentship of Shiromani Akali Dal (SAD). He submitted his resignation to the working committee of the party this afternoon. Party spokesperson Dr. Daljeet Singh Cheema announced this

on social media platform X. Dr. Cheema said that Mr. Badal submitted his resignation to pave the way for the election of a new president.

<><><><>

**E-n-C DESK/RAJESH BALI/ JALANDHAR/ MAIL/ 1540 HRS**

**GAURAV::RZ EP-I 16.11.2024**

**REV. EVE. CHHATTISGARH-MAOISTS ENCOUNTER**

In Chhattisgarh, five Maoists, including two females, were killed in an encounter with security forces today. A joint team of **security forces** was conducting a search operation in the North Aboojhmaad area of Narayanpur district after receiving intelligence inputs about the presence of Maoists in the area. **During the operation, an encounter took place, resulting in the killing of five Maoists. The bodies of the killed Maoists have been recovered by the security forces.** Apart from this, a large number of arms and ammunition, including a self-loading rifle, have been recovered from the spot. **Two security personnel were injured in the exchange of fire and have been admitted to the hospital. Their condition is stable and out of danger.** The search operation is still ongoing in the area **when reports last came in.**

<><><><>

**ENC DESK/VIKALP SHUKLA/ RAIPUR/ MAIL/ 1821 HRS**